W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక



ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

26-6-2025



## మునగ తోటల నిర్వహణపై రైతులకు కీలక సూచనలు

నవంబర్-డిసెంబర్ మాసాల్లో నాటిన మునగ తోటలు ప్రస్తుతం పూత మరియు కాయల దశలో ఉండటంతో, ఈ దశలో సరైన పర్యవేక్షణ లేకపోతే దిగుబడి తగ్గే ప్రమాదం ఉందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ రైతులకు సూచించారు. పంటల దిగుబడిపై ప్రతికూల ప్రభావం పడకుండా ఉండేందుకు రైతులు తీసుకోవలసిన చర్యలపై వ్యవసాయ శాఖ నిపుణులతో కలిసి కలెక్టర్ చర్చించారు.ఈ సందర్భంగా కలెక్టర్ రైతులకు పలు కీలక సూచనలు చేశారు:

04




04

## అర్హులైన నిరుపేదలకు సంక్షేమ పథకాలు

### వ్యవసాయ మంత్రి తుమ్మల

అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. మంత్రివర్యులు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి బుధవారం ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 4వ డివిజన్ రాజీవ్ నగర్ గుట్ట ప్రాంతంలో టి.యు.ఎఫ్. ఐ.డి.సి. నిధులు 50 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.




## భారంగా పుస్తక ధరలు

03

### తలలు బాదుకుంటున్న తల్లిదండ్రులు

విద్యా సంవత్సరం మొదల వుతోందంటే పిల్లల చదువు పేరుతో మధ్యతరగతి కు టుంబాల్లో ఆర్థిక ఒత్తిడి మొదలవుతోంది. ముఖ్యం గా ప్రైవేట్ పాఠశాలల్లో పాఠ్య పుస్తకాలు, వర్క్‌బుక్స్, నోట్ బుక్స్, ప్రాజెక్ట్ పుస్తకాల ధర లు పెరిగిపోవడంతో, తల్లి దండ్రులు ఆందోళన చెందు తున్నారు.

# కలెక్టర్ ఫైర్

## ఖమ్మం జీజీహెచ్‌లో ఆసుపత్రిలో కంపుపై కలెక్టర్ అనుదీప్ ఆగ్రహం

- వార్డు లలో చెత్త, డయాలసిస్‌లో దురవస్థ
- సమ్మె, సమస్యలపై స్పందించని సిబ్బంది

ఖమ్మం మహా

స్వచ్ఛమైన వైద్యం అందించాల్సిన ప్రభుత్వ ఆసుపత్రిలోనే చెత్త రాజ్యం కొనసాగుతుంటే, సాధారణ ప్రజలకు ఏం మిగులుతుంది? ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (జీజీహెచ్) లో పారిశుద్ధ్య కార్మికులు సమ్మె చేయడం వల్ల నెలకొన్న గందరగోళ పరిస్థితులపై జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తలెత్తిన అసహనం... సమగ్ర తనిఖీకి దారి తీసింది.





07

# అభివృద్ధి పనులకు ఇసుక ఉంచాలి

## ఇంజనీరింగ్ శాఖల అధికారులతో కలెక్టర్ అనుదీప్







**ఖమ్మం, మహా:** జిల్లాలో అభివృద్ధి పనులకు అవసరమైన ఇసుక అందుబాటులో ఉంచాలని, ఎక్కడా కొరత రావడానికి వీలు లేదని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లో బుధవారం మైనింగ్, వివిధ ఇంజనీరింగ్ శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో జరిగే ప్రభుత్వ అభివృద్ధి, ప్రాధాన్యత కార్యక్రమాలకు ఎట్టి పరిస్థితుల్లో ఇసుక కొరతరాకుండా టిజిఎండిసి చూసుకోవాలని అన్నారు. జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనులకు సంబంధించి అవసరమైన ఇసుక వివరాలను సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు టి.జి.ఎం.డి.సి. కు అందించాలని, నేరుగా వర్క్ సైట్ వద్ద అవసరమైన మేర ఇసుక అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు. టి.జి.ఎం.డి.సి. ఖమ్మం క్రొత్త బస్టాండ్ దగ్గర డిగ్రీ కళాశాల ఎదురుగా సాండ్ బజార్ ఏర్పాటు చేసిందని, అదే రీతిలో డిప్యూటీ సీఎం ఆదేశాల మేరకు మధిర మార్కెట్ యార్డు, పాలేరు తహసిల్దార్, కూసుమంచి ఎంపిడిఓ కార్యాలయం, సత్తుపల్లి మార్కెట్ యార్డు వద్ద సాండ్ బజార్ల ఏర్పాటు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. సాండ్ బజార్ ల నిర్వహణ స్వయం సహాయక మహిళా సంఘాలకు అప్పగించడం వల్ల, నెలలో ఇసుక అమ్మకం ఎంత, నెలకు ఎంత ఆదాయం వారికి సమకూరుతుందో నివేదిక అందించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో జరిగే ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు నిబంధనల ప్రకారం జీరో పర్మిట్ విధానం పటిష్ఠంగా అమలు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో మైన్స్ ఏడి సాయినాథ్, టిజిఎడిసి పీవో జి. శంకర్ నాయక్, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, ఇర్రిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, మిషన్ భగీరథ ఇఇ వాణిశ్రీ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వరద విపత్తులను ఎదుర్కొనేందుకు సన్నద్ధం కావాలి

వరద విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అధికారులు సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో పోలీస్ కమీషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ లతో కలిసి విపత్తుల నిర్వహణపై జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓలతో బుధవారం సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ గతంలో ముంపునకు గురైన ప్రతి హ్యాబిటేషన్ ఇంటిలో ప్రజలను మరోసారి వరదలు వస్తే ఎక్కడికి తరలిస్తామనే మైక్రో లెవల్ ప్లానింగ్ సిద్ధం చేసుకోవాలని అన్నారు. వరదల గురించి ముందుగానే మనకు సమాచారం అందేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని, వరంగల్, మహబూబాబాద్, ఖమ్మం జిల్లాల్లో ఉన్న నీటి వనరులను నిరంతరం మానిటరింగ్ చేయాలని అన్నారు. పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కోవాలంటే ముందు జాగ్రత్త చర్యలు చాలా అవసరమని అన్నారు. లో తట్టు ప్రాంతాల స్థానిక నాయకులతో సమన్వయంతో ఉండాలని, ప్రజలలో అనవసర ఆందోళన సృష్టించవద్దని అన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో పునరావాస కేంద్రాలను సమీప ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలని, లోతట్టు ప్రాంతాల్లోనీ రోడ్డు గుంతలు పూడ్చివేయాలని అన్నారు.





## ఆసుపత్రుల్లో మెరుగైన సేవలు అందించాలి



**ఖమ్మం, మహా:** మెరుగైన సేవలతో ప్రజల్లో ప్రభుత్వ ఆస్పత్రులపై నమ్మకం పెంచాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, బుధవారం ఉదయం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో ఉన్న టాయిలెట్స్, డయాలసిస్ వార్డు, ఫార్మసీ స్టోర్, జనరల్ వార్డు, కిచెన్ లను తనిఖీ చేసి, ఆసుపత్రిలోని రోగులతో కలెక్టర్ మాట్లాడారు. వారికి అందుతున్న వైద్య సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పురుషుల మెడికల్ వార్డు లో అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎప్పుడు, ఏ ఇబ్బందితో ఆసుపత్రికి వచ్చింది, డాక్టర్లు చూశారా, మందులు ఇచ్చారా, పరీక్షలు చేస్తున్నారా, నర్సులు, సిబ్బంది సేవలపై రోగులను అడిగి కలెక్టర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మనం మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు. ఆసుపత్రి ప్రాంగణం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పారిశుద్ధ్యం అంశంలో ఎటువంటి లోటుపాట్లు ఉండటానికి వీలు లేదని, అత్యంత ప్రాధాన్యత అంశంగా పరిగణించాలని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

## శ్రీ స్థంభాద్రి సేవా సమితి ఆధ్వర్యంలో గో దాణా వితరణ



**ఖమ్మం సిటీ, మహా:** శ్రీ స్థంభాద్రి సేవా సమితి ఆధ్వర్యంలో జ్యేష్ఠ మాస బహుళ అమావాస్య సందర్భంగా గోదాణా విరాళ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక పెద్దలు, వ్యాపారులు, గో ప్రేమికులు, సమితి సభ్యులు దాతృత్వంతో రూ.50,000 విలువైన గో దాణా వివిధ గోశాలలకు అందజేశారు. ఈ సందర్భంగా టేకులపల్లి శ్రీ వెంకటేశ్వర గోశాలకు మినప చున్నీ, గొల్లగూడెం ఓం శ్రీకృష్ణ గోశాలకు బెల్లం, తవుడు, పెసర, కంది, బొబ్బర చున్నీ, గోధుమ పిండి, కూరగాయలు, కరిగిరి లక్ష్మీ రంగనాథ స్వామి గోశాలకు తవుడు బస్తాలు, బెల్లం బాక్సులు సమర్పించారు. ఈ సేవా కార్యక్రమంలో సేవా సమితి కన్వీనర్ తూములూరి లక్ష్మీ నరసింహారావు, పల్లా లింగయ్య, దేవరశెట్టి రామారావు, జంగిలి రమణ, సుంకర యెల్లారావు, పులిపాటి సంపత్ కుమార్, కందిబండ రమేష్, దేవిశెట్టి బాబు, పెనుగొండ సాయికుమార్, వంగవీటి నవీన్, కటకం భాస్కర్, వంగవీటి శ్రీనివాసరావు, చల్లా రమేష్, మిట్టపల్లి ప్రభాకర్ రావు, సిరికొండ వెంకటేశ్వర్లు, పెనుగొండ ఉమాశంకర్, జూలకంటి సంతోష్, మైలవరపు భద్రయ్య దంపతులు, ఆర్తి గోవిందరావు, బుర్రి చంద్రయ్య, చీకటిమళ్ల పవన్ తదితరులు పాల్గొన్నారు.

## గోడౌన్‌లపై ఆకస్మిక తనిఖీ చేసిన నాగేశ్వరరావు

**ఇల్లందు, మహా:** ఇల్లందు నియోజకవర్గంలోని ముచ్చర్ల గ్రామంలో గోడౌన్‌లను రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ఆకస్మిక తనిఖీ చేశారు. ఆయనతో పాటు డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఉన్నారు. తనిఖీల్లో భాగంగా మిల్లర్లు సరఫరా చేసిన సన్న బియ్యాన్ని పరిశీలించి, భద్రతా ఏర్పాట్లను పరిగణించారు. గోడౌన్‌లో స్టాక్ వివరాలు, ఎగుమతులు-దిగుమతుల సమాచారం అడిగి తెలుసుకున్నారు. స్టాఫ్ రిజిష్టర్‌ను పరిశీలించిన చైర్మన్, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్న నరేశ్‌పై ఆగ్రహం వ్యక్తం చేసి, అధికారులకు చర్యలు తీసుకోవాలని సూచించారు. విధుల్లో శ్రద్ధ లేకుంటే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.



# మొక్కల పెంపకంలో ఖమ్మంను ఆదర్శంగా నిలపాలి



**ఖమ్మం,మహా:** పచ్చదనం పెంపొందించేందుకు నిర్వహించే వన మహోత్సవం కార్యక్రమంలో విస్తృతంగా మొక్కలు నాటేందుకు సంబంధిత శాఖల అధికారులు మొక్కలు సిద్ధం చేయాలని ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్ చింతకాని మండలంలో బుధవారం పర్యటించారు. వందనం గ్రామంలోని నర్సరీ ని సందర్శించి, నర్సరీ అంతా కలియతిరిగి మొక్కలను పరిశీలించారు. జిల్లాలో వన మహోత్సవంలో భాగంగా నిర్దేశిత లక్ష్యం మేరకు మొక్కలు నాటేందుకు ప్రతి గ్రామంలో వన నర్సరీల ద్వారా మొక్కలు పెంచి అదే గ్రామంలో నాటించడానికి ఏర్పాట్లు చేయాలని, మొక్కల సంరక్షణకు చేయాల్సిన కార్యచరణ సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మొక్కలు పెంచడంలో ఖమ్మం జిల్లాకు ఆదర్శంగా నిలపాలన్నారు. గతం కంటే స్పష్టమైన మార్పు కనిపించాలన్నారు. వన మహోత్సవం కార్యక్రమం క్రింద జిల్లాలో ప్రతి శాఖ, వారికి కేటాయించిన లక్ష్యం మేరకు మొక్కలు నాటాలని అన్నారు. మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు అవసరమైన ట్రీ గార్డ్ మొదలైన ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు. ప్రతి శాఖ ఏ మొక్కలు నాటుతున్నామో స్పష్టమైన రికార్డు నిర్వహించాలన్నారు. 2 మీటర్ల ఎత్తు కంటే చిన్న మొక్కలు పెట్టడానికి వీలులేదని కలెక్టర్ తెలిపారు.


# సింగరేణి ఉద్యోగాల కుంభకోణంలో మరో అరెస్టు.

**కొత్తగూడెం, మహా:** సింగరేణి సంస్థలో ఉద్యోగాల పేరుతో జరుగుతున్న అవినీతిపై ఆపరేషన్ తీవ్రతరమవుతోంది. ఈ వ్యవహారంలో భాగంగా ఖమ్మం ఏసీబీ అధికారులు మరో అనుమానితుడిని అదుపులోకి తీసుకున్నారు. సాదర్ల ప్రశాంత్ అనే వ్యక్తిని బుధవారం భూపాలపల్లిలో అరెస్ట్ చేసినట్లు ఏసీబీ డీఎస్పీ వై. రమేష్ తెలిపారు. అతను కాకతీయ ఖని–1 ఇంక్లైన్‌లో జనరల్ మజ్దూర్‌గా పని చేస్తున్నాడు.ఈ కేసుకు సంబంధించిన దర్యాప్తులో ఇప్పటికే రాజేశ్వరరావు, కడాలి చైతన్యలను ఏసీబీ అరెస్ట్ చేసింది. ప్రశాంత్ కూడా ఇదే నకిలీ ఉద్యోగాల ముఠాకు చెందినవాడిగా గుర్తించారు. సింగరేణి ఉద్యోగ నియామకాల్లో చోటు చేసుకున్న అక్రమాలకు సంబంధించి ఈ మొత్తం వ్యవహారం భారీ మోసంగా మారుతుందన్న అంచనాలు వ్యక్తమవుతున్నాయి.ఈ ముఠా ఎలా పని చేసిందో, ఎవరి ద్వారా నియామకాలు జరిగాయో అనే కోణాల్లో ఏసీబీ అధికారులు లోతుగా విచారణ చేపట్టారు. ఇప్పటి వరకు వెలుగులోకి వచ్చిన ఆధారాల మేరకు మరికొంతమంది ప్రభావశాలులపై కూడా చర్యలు తీసుకునే అవకాశముందని విశ్వసనీయ వర్గాల సమాచారం. ఈ దర్యాప్తు నేపథ్యంలో సింగరేణి యాజమాన్యం ఆంతర్య పరిశీలన మొదలు పెట్టగా, ప్రభుత్వం కూడా దీనిపై తీవ్రంగా స్పందించే సూచనలు కనిపిస్తున్నాయి. ఉద్యోగాల పేరుతో జరిగే మోసాలకు ముగింపు పలకాలంటే కఠిన చర్యలు తప్పవని అధికార వర్గాలు భావిస్తున్నాయి.

# విద్యార్థులకు పెయింటింగ్ కాంపిటీషన్

**ఖమ్మం క్రైమ్, మహా:** అంతర్జాతీయ మాదక ద్రవ్యం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం ఖానాపురం హవేలీ పోలీసుల ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఎస్ స్కూల్ విద్యార్థులకు పెయింటింగ్ కాంపిటీషన్ నిర్వహించారు. ముఖ్యతిదిగా కార్యక్రమంలో పాల్గొన్న టౌన్ ఏసీపీ రమణమూర్తి మాట్లాడుతూ.. మాదకద్రవ్యాల వాడకంతో కలిగే నష్టాలపై వివరించారు. మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించే లక్ష్యంలో విద్యార్థులు భాగస్వామ్యం కావాలని సూచించారు. మత్తు పదార్థాలు అలవాటుపడి యువత మేధాశక్తిని వృథా చేసుకోవద్దని, డ్రగ్స్ ఒకసారి వాడినా వ్యసనంగా మారే ప్రమాదం ఉందని, డ్రగ్స్ వినియోగాన్ని యూత్ సోషల్ స్టేటస్, ఫ్యాషన్గా ఎంచుకోవడం దురదృష్టకారమని అన్నారు. దీనిద్వారా విలువైన జీవితాలు నష్టపోతారని గ్రహించాలని ఆయన అన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చెప్పిన సూచనలు పాటిస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. డ్రగ్స్ తీసుకుంటున్నా, విక్రయిస్తున్నా పోలీసులకు సమాచారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ భానుప్రకాశ్ ,స్కూల్ ప్రిన్సిపల్ పాల్గొన్నారు.






# భారంగా పుస్తక ధరలు

## తలలు బాదుకుంటున్న తల్లిదండ్రులు

**స్వేచ్ఛా కొనుగోలుకు అవకాశం లేకుండా స్కూల్‌లు, షాపుల మధ్య ఒప్పందాలు కొనసాగుతున్నట్టు ఆరోపణలు**

**పుస్తకాల ధరలపై ప్రభుత్వ నిబంధనలు గట్టిగా అమలుపరచాలని తల్లిదండ్రుల డిమాండ్**

విద్యా సంవత్సరం మొదలవుతోందంటే పిల్లల చదువు పేరుతో మధ్యతరగతి కుటుంబాల్లో ఆర్థిక ఒత్తిడి మొదలవుతోంది. ముఖ్యంగా ప్రైవేట్ పాఠశాలల్లో పాఠ్య పుస్తకాలు, వర్క్‌బుక్స్, నోట్ బుక్స్, ప్రాజెక్ట్ పుస్తకాల ధరలు పెరిగిపోవడంతో, తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఒక్కో విద్యార్థికి కనీసం రూ. 3,000 నుంచి రూ. 8,000 వరకు ఖర్చవుతోంది. ప్రతి ఏడాది ఈ ఖర్చు పెరుగుతుండడం, ధరలపై ఎలాంటి నియంత్రణ లేకపోవడం పరిస్థితిని మరింత క్లిష్టంగా మార్చింది.

అశ్వారావుపేట, మహా

### ధరలపై పోటీ కరువు..!

చదువులో నాణ్యత పేరుతో పాఠశాలలు కొన్ని ప్రత్యేక షాపుల నుంచే పుస్తకాలు కొనాలంటూ తల్లిదండ్రులపై ఒత్తిడి తెస్తున్నాయి. ఈ విధంగా పోటీ లేకుండా, ఒక్కో బుక్ కిట్టుకే నిర్దిష్ట ధరలు వసూలవుతున్నాయి. ప్రజలు కొనుగోలు చేసే స్వేచ్ఛ లేకపోవడం గమనార్హం.

### ధరలు నిజంగా పెరిగాయా..?

పుస్తకాల ధరలు పెరగడానికి ముద్రణ వ్యయం కారణమని ప్రచురణకర్తలు చెబుతున్నా, వాస్తవానికి.. బలమైన మార్కెట్ పోటీ లేకపోవడం, ప్రభుత్వ పర్యవేక్షణ లోపించడంతో స్కూల్‌లు–ప్రచురణకర్తలు–బుక్ డీలర్లు కలసి వ్యవస్థను వ్యాపారంగా మలుస్తున్నారు. వీటివల్లే ఈ ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### చర్యలు తీసుకోవాలి

పాఠశాలలు, పుస్తక షాపులు కలసి విద్యను వ్యాపారంగా మలచడాన్ని తల్లిదండ్రులు తీవ్రంగా విరుచుకుపడ్డారు. పిల్లల చదువును భారం కాకుండా చేయాలంటే, ప్రభుత్వం ఇప్పటికైనా నిబంధనలను కఠినంగా అమలు చేయాలని కోరుతున్నారు. పుస్తకాల ధరలపై నిబంధనలు లేకుండా విద్యా వ్యవస్థను వదిలేయడం సరికాదని అభిప్రాయపడుతున్నారు. పిల్లల భవిష్యత్తు కోసం పోరాటం చేయాల్సిన అవసరం ఉందని తల్లిదండ్రులు స్పష్టం చేస్తున్నారు.

# అర్హులైన నిరుపేదలకు సంక్షేమ పథకాలు

## వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల

- నగరంలో పారిశుధ్య నిర్వహణ, పచ్చదనం పెంపుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి
- సీజనల్ వ్యాధుల వ్యాప్తి నియంత్రణకు ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలి
- ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 4వ డివిజన్‌లో సీసీ రోడ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన





**ఖమ్మం,మహా:** అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. మంత్రివర్యులు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి బుధవారం ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 4వ డివిజన్ రాజీవ్ నగర్ గుట్ట ప్రాంతంలో టి.యు.ఎఫ్. ఐ.డి.సి. నిధులు 50 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ 4వ డివిజన్ రాజీవ్ నగర్ గుట్ట ప్రాంతంలో అవసరమైన విద్యుత్ లైన్లు వేసేందుకు నిధులు చెల్లించామని, స్థానిక అధికారులు దగ్గరుండి సరిగ్గా పని చేయించుకోవాలని అన్నారు. నిరుపేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. 6వ డివిజన్ లో ప్రజలందరి భాగస్వామ్యంతో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం చేపట్టాలని అన్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన పనులు వానలు రాకముందే పూర్తి చేయాలని, డ్రైయిన్ నిర్మాణ పనులు ప్రాధాన్యతగా చేపట్టాలని అన్నారు. 100 రోజుల యాక్షన్ ప్లాన్ అన్ని డివిజన్ లలో అమలు చేయాలని, వర్షాకాలంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. పేదలు నివసించే ప్రాంతాల్లో అధిక శ్రద్ధతో ప్రభుత్వ కార్యక్రమాలు అమలు చేయాలని అన్నారు. నగరంలో పెండింగ్ అంతర్గత రోడ్డు, డ్రైయిన్ నిర్మాణ పనులు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, వర్షాకాలం ముగిసిన తర్వాత వాటిని మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. డివిజన్ ను పరిశుభ్రంగా ఉంచుకోవడం, పెద్ద ఎత్తున మొక్కలు నాటి పచ్చదనం పెంచడం బాధ్యతగా చేయాలని, ఖాళీ స్థలంలో నీరు నిల్వ ఉండకుండా, చెత్త పేరుకొని పోకుండా చూడాలని, ప్రైవేట్ ఖాళీ స్థలాలకు ఫెన్సింగ్, గ్రౌండ్ లెవెలింగ్ వంటి పనులు చేపట్టాలని భూ యజమానులకు నోటీసులు జారీ చేయాలని అన్నారు. నగర మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ డివిజన్ లో అంతర్గత రోడ్లు, డ్రైయిన్ నాణ్యతతో నిర్మించుకోవాలని అన్నారు. మన ఇంటి ముందు చెత్త వేయవద్దని, కార్పోరేషన్ అధికారులకు సహకరించాలని అన్నారు. ఖమ్మం నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని, ప్రజలు తమ వంతు బాధ్యత నెరవేర్చాలని అన్నారు. నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ 580 మీటర్ల మేర రోడ్డు నిర్మాణ పనులకు 50 లక్షల రూపాయలతో నేడు శంకుస్థాపన చేశామని అన్నారు. నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు రోడ్డు విస్తరణ పనులు, పేయింటింగ్ పనులు, పారిశుధ్య నిర్వహణ కోసం నూతన వాహనాలను కొనుగోలు చేశామని అన్నారు. నగరంలో ప్రజలకు ప్రాథమిక వసతుల కల్పన లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహ్రా, పబ్లిక్ హెల్త్ ఇఇ వి.రంజిత్, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, ఖమ్మం. ఆర్డీఓ నరసింహా రావు, ఖమ్మం అర్బన్ తహసిల్దార్ సైదులు, కార్పొరేటర్ లు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, పాల్గొన్నారు.

## పరిశుభ్రమైన ఖమ్మం నగరం తయారు చేసేందుకు ప్రజలు సహకరించాలి

పరిశుభ్రమైన ఖమ్మం నగరం తయారు చేసేందుకు ప్రజలు సహకరించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.మంత్రివర్యులు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి బుధవారం ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 11వ డివిజన్ వరదయ్య నగర్ లో నిర్వహించిన ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ వానలు రాక ముందే కార్పోరేషన్ అధికారులు ప్రత్యేక చొరవతో కాల్వలో మురుగు నీరు నిల్వ ఉండకుండా, ఎక్కడా చెత్త పేరుకొని పోకుండా, దుర్గంధం రాకుండా 100 రోజుల ప్రణాళిక సిద్ధం చేసుకుని గత 20 రోజులుగా ప్రతి డివిజన్ లో ప్రజల సహకారంతో ముందుకు సాగుతున్నారని అన్నారు.ప్రతి ఇంటి నుంచి చెత్తను రోజూ సేకరిస్తున్నట్లు, రోడ్లు, డ్రైయిన్ లలో చెత్త వేయవద్దని అన్నారు. పరిశుభ్రమైన ఖమ్మం తయారు చేసేందుకు కార్పొరేషన్ చేసే కృషికి ప్రజలు సహకరించాలని మంత్రి కోరారు. మన నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుకుంటే మనకు, మన పిల్లలకు మంచి ఆరోగ్యం లభిస్తుందని అన్నారు. నగర మేయర్ నీరజ మాట్లాడుతూ, 100 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా ప్రతి డివిజన్ లో ఉన్న డ్రైయిన్లను శుభ్రం చేయడం, పెద్ద ఎత్తున మొక్కలు నాటడం, పిచ్చి మొక్కల తొలగింపు వంటి కార్యక్రమాలను చేపట్టామని అన్నారు.



# మునగ తోటల నిర్వహణపై రైతులకు కీలక సూచనలు

**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 25 (మహా):** జిల్లాలో నవంబర్-డిసెంబర్ మాసాల్లో నాటిన మునగ తోటలు ప్రస్తుతం పూత మరియు కాయల దశలో ఉండటంతో, ఈ దశలో సరైన పర్యవేక్షణ లేకపోతే దిగుబడి తగ్గే ప్రమాదం ఉందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ రైతులకు సూచించారు. పంటల దిగుబడిపై ప్రతికూల ప్రభావం పడకుండా ఉండేందుకు రైతులు తీసుకోవలసిన చర్యలపై వ్యవసాయ శాఖ నిపుణులతో కలిసి కలెక్టర్ చర్చించారు.ఈ సందర్భంగా కలెక్టర్ రైతులకు పలు కీలక సూచనలు చేశారు:

**నీటి నిల్వ నివారణ:**
వర్షాకాలంలో తోటల్లో నీరు నిలవకుండా చూడాలి. మీరు నిల్వ ఉంటే మొక్కల వేర్లు కుళ్ళిపోవడం, తెగుళ్లు వ్యాపించడం జరుగుతుంది కాబట్టి నిల్వకుండా చేయాల్సిన అవసరం ఉంటుంది. దానికిగాను ఉపాధి హామీ పథకం కింద 12 - 12 మీటర్ల నీటి కుంటలు తవ్వించుకోవాలి. లేకపోతే రైతులు స్వయంగా చిన్న గుంటలు (3-3 మీటర్లు) తవ్వి నీరు పారేలా చర్యలు తీసుకోవాలి అన్నారు.

**తేమ నిర్వహణ:** వర్షాల మధ్య ఎండలు పడటం వల్ల తోటలో తేమ లోపించే అవకాశం ఉంది. కాయల దశలో తేమను నిలుపుకోవడం అత్యవసరం. తేమ/ నీరు సరైన స్థాయిలో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలి .

**ఎరువుల వినియోగం:** పుష్పోత్పత్తి మరియు కాయల అభివృద్ధి దశలో మొక్కలకు పశువుల ఎరువు (5-10 కేజీలు), యూరియా (100 గ్రా), పొటాష్ (50 గ్రా) ఇవ్వాలి. లేదా డ్రిప్ ద్వారా నీటిలో కరిగే ఎరువులు 19:19:19 లేదా 13:0:45 వారానికి ఒకసారి ఇవ్వాలని సూచించారు.

**కలుపు నివారణ:**
పోషకాలు కలుపులకు పోకుండా, ప్రతి వారం తోట పరిశీలించి కలుపును తొలగించాలి.

**పురుగు నియంత్రణ:**
ఆకులను తినే గొంగళి పురుగుల నియంత్రణకు ( 15 రోజులకు ఒకసారి ) వేప కషాయం పిచికారి చేయాలి. అవసరమైతే నిపుణుల సూచనల మేరకు ప్రొక్లెయిం, డెలిగేట్ ,కొరాజెన్ వంటివి వినియోగించాలని కలెక్టర్ సూచించారు.

**తెగుళ్ల నివారణ:**
ఆకుమచ్చ తెగుళ్ల నియంత్రణకు వేప నూనె 15 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలి. లేదా కార్బెండాజిన్, మాంకోజెబ్ , వంటి మందులు నిపుణుల సలహాతో వాడాలని సూచించారు . రైతులు ఈ సూచనలు పాటిస్తే తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. రైతులు మరిన్ని వివరాల కోసం మండల వ్యవసాయ అధికారులను సంప్రదించవచ్చు అని తెలిపారు. ప్రతి మండల వ్యవసాయ అధికారి (ఎఒ), విస్తరణ అధికారి (ఎఇఓ) గ్రామస్థాయిలో ఈ సూచనలను విస్తృతంగా ప్రచారం చేయాలని, రైతులకు అవగాహన కల్పించేందుకు క్షేత్ర స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. రైతుల సందేహాల నివృత్తికి అధికారుల అందుబాటులో ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

# ఖమ్మంలో బీజేపీ చైతన్య సభలకు ముహూర్తం సిద్ధం

**ఖమ్మం, మహా:** 1975లో కాంగ్రెస్ ప్రభుత్వం విధించిన ఎమర్జెన్సీకి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాల్సిన అవసరం ఎంతవాటిదో నేటి పరిస్థితుల్లో మరింత స్పష్టమవుతోంది అని భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నెల్లూరీ కోటేశ్వరరావు వ్యాఖ్యానించారు. ఈనెల 26 వ తేదీన ఖమ్మం పట్టణంలోని మినర్వా గ్రాండ్ హొటల్‌లో జరగబోయే బీజేపీ చైతన్య సభల నేపథ్యంలో మీడియాకు వివరాలు తెలియజేశారు. “1975 జూన్ 25న అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ విధించిన ఎమర్జెన్సీ ప్రజాస్వామ్యానికి శరవేగంగా దెబ్బ కొట్టిన ఘోర చీకటి అధ్యాయంగా చరిత్రలో నిలిచిపోయింది. లక్షల మంది నాయకులను అకారణంగా జైళ్లకు తరలించారు. మౌలిక హక్కులు నిలిపివేశారు. అబద్ధాలను ప్రచారం చేశారు. అలా కాంగ్రెస్ విధించిన ఎమర్జెన్సీపై బీజేపీ చైతన్యం కలిగించాలనే లక్ష్యంతో దేశవ్యాప్తంగా సమావేశాలు నిర్వహిస్తోంది. ఈ క్రమంలోనే రేపు మన ఖమ్మం పట్టణంలో ఒక చారిత్రక సభ జరుగుతోంది,” అని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, బీజేపీ ముఖ్యనేత శ్రీ ఈటెల రాజేందర్ , కేంద్ర మాజీ ఎంపీ శ్రీ ఆజ్మీరా సీతారాం నాయక్ పాల్గొంటున్నట్లు తెలియజేశారు. “ఈటెల బహుళ అనుభవం కలిగిన నాయకుడు. ఆయన ప్రసంగం ఖమ్మం ప్రజలకు ప్రేరణనిచ్చేలా ఉంటుంది. బీజేపీ గెలిచిన తర్వాత తెలంగాణలో ప్రజాస్వామ్య వ్యవస్థల పునర్నిర్మాణం ఎలా జరగాలి అనే అంశాలను ఆయన స్పష్టంగా వివరిస్తారు,” అని పేర్కొన్నారు. అదే విధంగా, మధ్యాహ్నం 2 గంటలకు ఖమ్మం నగరంలోని మినర్వా గ్రాండ్ హొటల్లో ఫోటో ఎగ్జిబిషన్ ప్రారంభమవుతుందనీ, 2.30 గంటలకు ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం 3.30 గంటలకు పాలేరు నియోజకవర్గం లోని కూసుమంచి బీవీ రెడ్డి ఫంక్షన్ హాల్ లో బహిరంగ సభ ప్రారంభమవుతుందని వెల్లడించారు. సభకోసం అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని చెప్పారు. జిల్లాలోని కార్యకర్తలు, మద్దతుదారులు, ప్రజాస్వామ్యాన్ని ప్రేమించే ప్రతిఒక్కరూ ఈ చైతన్య సభకు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# చదువుతోనే సమాజంలో ఉన్నత స్థానం



**చింతకాని, మహా:** చదువు తోనే సమాజంలో ఉన్నత స్థానం సాధించవచ్చని, ప్రైవేట్ కంటే మెరుగ్గా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అందిస్తున్నామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. బుధవారం చింతకాని మండలం వందనం గ్రామంలోని మండల పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. కలెక్టర్ స్కూల్ పరిసరాలు, పిల్లల టాయిలెట్స్, వంటగది, పాఠశాల నందు తరగతి గదులు తిరుగుతూ, విద్యా బోధన ప్రక్రియను పరిశీలించారు. పాఠశాలలో మొదటి తరగతి, ఐదవ తరగతి క్లాస్ రూం లోకి వెళ్లి ఉపాధ్యాయురాలు ఇంగ్లీష్ బోధిస్తున్న తీరును పరిశీలించారు. విద్యార్థులతో కలెక్టర్ ఇంగ్లీష్ లో మాట్లాడారు. పూర్తి స్థాయిలో పాఠ్యపుస్తకాలు వచ్చాయా అని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు కొత్త వర్క్ బుక్స్ లను కలెక్టర్ పంపిణీ చేశారు. నాణ్యమైన విద్యా బోధనతో పాటు విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

# రైతుల అభివృద్ధికి బ్యాంకులు దోహదపడాలి

**వేంసూర్, మహా:** రైతుల అభివృద్ధికి బ్యాంకులు తమ వంతు సహకారం అందించి దోహదపడాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. మంత్రివర్యులు, బుధవారం వేంసూర్ మండలం అడసర్లపాడు, కందుకూరు గ్రామాల్లో పర్యటించి జిల్లా కేంద్ర సహకార బ్యాంకు లిమిటెడ్ నూతన బ్రాంచిలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ రైతుల అభివృద్ధికి బ్యాంకులు సంపూర్ణ సహకారం అందించాలని అన్నారు. పంట రుణాలతో పాటు వ్యవసాయ రంగ అభివృద్ధికి దోహదపడే విధంగా వ్యవసాయ టర్మ్ రుణాలు, వ్యవసాయ సంబంధిత రంగాల అభివృద్ధికి రుణాలను నిర్దేశించుకున్న లక్ష్యాల ప్రకారం పంపిణీ చేయాలని మంత్రి సూచించారు.







# ఖమ్మంలో లింగ నిర్ధారణ కలకలం..!

## ఇంట్లోనే బయటపడిన స్కాన్ కేంద్రం.. పట్టపగలే నిషేధిత గర్భ పరీక్షలు

**ఖమ్మం,మహా:** ఖమ్మం నగరంలో, మానవత్వాన్ని మంటగలిపే అమానవీయ ఘటన ఒక్కసారి కాదు –ఎన్నిసార్లు జరిగితేనైనా అది శ్రద్ధగా పరిశీలించాల్సిన ఆవశ్యకత ఉన్న సమస్యగా నిలుస్తోంది. ఓ సామాన్య ఎలక్ట్రిషియన్ రూపం లో బయటపడిన ఈ ‘లింగ నిర్ధారణ నేరం’ గర్భంలో ఉన్న శిశువుల హక్కులను బలిపీఠం మీదే చంపేస్తోంది. సామాజిక అవగాహన ఎంత తీవ్రంగా అవసరమో, చట్టాల అమలు మరింత గట్టి చేయాల్సిన అవసరం ఎంత ఉందో ఈ తాజా ఘటన గట్టిగా హితబోధ చేస్తోంది. అన్నవరపు అంజిరెడ్డి అనే ప్రైవేట్ ఎలక్ట్రిషియన్ తన నివాసంలో నిషేధిత స్కానింగ్ పరికరంతో లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తూ పట్టుబడటం, ఖమ్మం నగరంలో న్యాయవ్యవస్థ పట్లా, ఆరోగ్య పరిరక్షణ వ్యవస్థ పట్లా అవమానకర ఉదాహరణగా నిలుస్తోంది. ఖమ్మం నగరంలో ఓ ఎలక్ట్రిషియన్ రూపంలో సాగిన గర్భాల పీడన దారుణాన్ని పోలీసు బృందం బహిర్గతం చేసింది. టాస్క్‌ఫోర్స్ దాడుల్లో అన్నవరపు అంజిరెడ్డి అనే వ్యక్తి అరెస్టయిన సంఘటన కలకలం రేపుతోంది. పంపింగ్ వెల్ రోడ్డులో నివాసం ఉండే అన్నవరపు అంజిరెడ్డి, చాలాకాలంగా ఖమ్మంలో ప్రైవేట్ ఎలక్ట్రిషియన్‌గా పనిచేస్తున్నాడు. అయితే, ఈ వృత్తిని ఆవరణంగా చేసుకుని, అతను ఇంట్లోనే నిషేధితమైన లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నాడన్న సమాచారంతో టాస్క్‌ఫోర్స్ పోలీసులు రంగంలోకి దిగారు. బుధవారం ఉదయం, ఖమ్మం టాస్క్‌ఫోర్స్ పోలీసులు, వైద్య ఆరోగ్యశాఖతో కలిసి ఆకస్మికంగా అతని ఇంటిపై దాడి చేశారు. ఈ దాడిలో పోర్టబుల్ అల్ట్రాసౌండ్ స్కానింగ్ యంత్రం, ల్యాప్‌టాప్, సంబంధిత రికార్డులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఆయనను ఖమ్మం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు. ఈ కేసులో పి సి ఈ ఎన్ డి టి చట్టం, 1994 ప్రకారం పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఆరోగ్యశాఖ డీఎంహెచ్‌ఓ డాక్టర్ కళావతిబాయి, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ సైదులు, టాస్క్‌ఫోర్స్ ఏసీపీ రవి ఆధ్వర్యంలో ఈ ఆపరేషన్ విజయవంతమైంది. చట్ట ప్రకారం, లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం నేరం. గర్భంలోని శిశువు లింగం తెలుసుకొని ఆ ఆధారంగా గర్భస్రావం చేయడం వంటి సామాజిక దుష్ప్రవర్తనను నివారించేందుకే పి సి పి ఎన్ డి టి చట్టం అమలులోకి వచ్చింది. అయినప్పటికీ, ఇటువంటి వ్యవస్థల వైఫల్యం, అవినీతి, ప్రజల్లో అజ్ఞానం వల్ల ఈ నేరాలు కొనసాగుతున్నాయని డీఎంహెచ్‌ఓ కళావతిబాయి ఆవేదన వ్యక్తం చేశారు. “ఇది కేవలం ఓ వ్యక్తిని అరెస్ట్ చేయడం కాదు... ఇది సమాజాన్ని, తల్లితనాన్ని, జీవసౌందర్యాన్ని రక్షించేందుకు జరిగిన చిన్న యుద్ధం. పాపలను పుట్టనీయకుండా అడ్డుకునే ప్రయత్నాలను తిప్పికొట్టే శక్తి చట్టానికి ఉందని నిరూపించిన ఘట్టం ఇది,” అని ఆమె వ్యాఖ్యానించారు. ఇలాంటి వారిపై కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఎంతవరకు న్యాయవ్యవస్థలో అమలవుతోంది అన్నది ప్రజాస్వామ్యానికి పరీక్షగా నిలుస్తోంది. మహిళా సంఘాలు, హ్యూమన్ రైట్స్ ఫోరంలు ఈ ఘటనపై స్పందిస్తూ నేరస్తులపై ఐదేళ్ల కఠిన శిక్షను అమలు చేయాలని డిమాండ్ చేశాయి.

# తాటి చెట్టు పైనుండి పడి గీత కార్మికుడు మృతి



**బోనకల్ మహా:** ప్రమాదవశాత్తు తాటి చెట్టు పైనుండి పడి గీత కార్మికుడు మృతి చెందాడు. ఈ ఘటన మండలంలోని ఆళ్లపాడు గ్రామంలో మంగళవారం సాయంత్రం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం...మంద రాములు(42) తండ్రి వెంకటేశ్వర్లు రోజు మాదిరిగానే కల్లు తీసేందుకు తాటి చెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు జారడంతో కిందపడి తీవ్రంగా గాయపడ్డాడు.బాధితుడిని గమనించిన స్థానికులు చికిత్స కోసం ఖమ్మం ఆసుపత్రికి తీసుకువెళ్తుండగా మార్గమ ధ్యంలో చనిపోయినట్లు వారు తెలిపారు, మృతునికి భార్య ఇద్దరు ఆడపిల్లలు, ఒక కుమారుడు ఉన్నారు. రాములు తాటి ముంజలు అమ్ముతూ జీవనం కొనసాగిస్తున్నాడు, కుటుంబాన్ని పోషించే పెద్ద దిక్కును కోల్పోవడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నేరుగా వినిపిస్తున్నారు.

FOLLOW: @ANNTELUGU
26-6-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# ఘోర విషాదం

**తండ్రీ కొడుకులను బలి తీసుకున్న విద్యుత్ తీగ** | **ఇల్లందులో మృతితో విషాదఛాయలు**

## స్విచ్ ఆఫ్ చేసి మరో ప్రాణం కాపాడిన పొరుగువారు

**ఇల్లందు, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు మండలంలోని ఎల్లాపురం గ్రామంలో బుధవారం తెల్లవారుజామున చోటుచేసుకున్న విద్యుత్ ప్రమాదం ఒక కుటుంబాన్ని అతలాకుతలం చేసింది. రోజువారీ కూలీగా జీవనం సాగిస్తున్న ఏనుగు నరసయ్య (56), ఆయన కుమారుడు విద్యుత్ షాక్‌కు బలయ్యారు. గడచిన రాత్రి శ్రమించి ఇంటికి చేరిన నరసయ్య, తెల్లవారుజామున లేచి శౌచానికి వెళ్లేందుకు సిద్ధమయ్యారు. అయితే ఆ క్షణం వారి కుటుంబానికి విషాద ఘడియగా మారింది. వివరాల ప్రకారం, ఇంటి వాసులు దుస్తులు ఆరేయడానికి ఉపయోగించే ఇనుప తీగకు విద్యుత్ సరఫరా అయింది. ఇది ఇల్లు ఆనుకుని ఉన్న విద్యుత్ స్తంభానికి చెందిన తీగ విరిగి రేకుపై పడడంతో ఘటన చోటుచేసుకుంది. పరిస్థితిని అర్థం చేసుకోకుండా, నరసయ్య ఆ తీగను పక్కకు జరిపి వెళ్లాలని ప్రయత్నించగా తీవ్రంగా విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందా రు. ఆ సమయంలో తండ్రిని వెంబడిం చి వచ్చిన కుమారుడు కూడా అదే తీగను పట్టుకు ని విద్యుత్ షాక్‌కు గురై ప్రాణాలు కోల్పో యాడు.



### మరణాన్ని కళ్లారా చూసిన భార్య.. తల్లి

ఈ హృదయవిదారక దృశ్యాన్ని గమనించిన నరసయ్య భార్య కూడా ఆ ప్రాంతానికి వచ్చి విద్యుత్ ప్రభావానికి గురయ్యారు. ఆమె గట్టిగా కేకలవేసిన సమయంలో పక్కింటి వారు స్పందించి మెయిన్ స్విచ్ ఆఫ్ చేయడం వల్ల ఆమె ప్రాణాలు రక్షితమయ్యాయి. కానీ ఆమెకు తీవ్ర గాయాలయ్యాయి. ప్రస్తుతం ఆమెను ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, ఆమె ఆరోగ్యం కూడా విషమంగా ఉన్నట్లు సమాచారం.

### మృతి చెందిన తండ్రీకొడుకుల మృతదేహాలు మార్చురీకి తరలింపు

ఈ హఠాత్ ప్రమాద ఘటనకు గ్రామం మొత్తం షాక్‌కు లోనైంది. ఎల్లాపురంలో ఒకేసారి తండ్రీ కొడుకు మృతి చెందడంతో గ్రామ ప్రజలు శోకసంద్రంలో మునిగిపోయారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గ్రామంలోని ప్రతి మూలలో విషాదం అలముకున్నది. కుటుంబసభ్యుల రోదనలు అందరి హృదయాలను కలచివేస్తున్నాయి.

### సంబంధిత అధికారుల నిర్లక్ష్యమా?

ఈ ఘటన నేపథ్యంలో విద్యుత్ శాఖపై గ్రామస్థుల్లో ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. 'విద్యుత్ తీగలు ఇలా ఊడిపడే స్థితికి ఎందుకు వచ్చాయి?', 'ఎప్పుడు కరెంట్ పోవడం, రావడం జరుగుతుందో ఎవరూ చెప్పలేరు. భద్రతా చర్యలు తీసుకుంటున్నామన్న శాఖ కేవలం మాటలకే పరిమితమా?' అంటూ పలువురు మండిపడుతున్నారు. గతంలో కూడా ఇలాంటి సంఘటనలు జరిగాయన్న చర్చలు వినిపిస్తున్నాయి. కానీ తగిన బద్లే లేదు. ఇలాంటి విషాద ఘటనలు మరలికమానాలంటే, విద్యుత్ శాఖ మరియు గ్రామ పంచాయతీ అధికారులు సమర్థవంతమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని గ్రామస్థులు భావిస్తున్నారు. తండ్రీకొడుకులను కోల్పోయిన ఆ కుటుంబానికి ఆర్థికంగా సహాయం చేయాలని, బాధితురాలైన నరసయ్య భార్యకు మెరుగైన వైద్యం కల్పించాలని ప్రజాప్రతినిధులను విజ్ఞప్తి చేస్తున్నారు.

# ప్రజాసమస్యలపై పోరాటం చేయాలి

**నేలకొండపల్లి, జూన్ 25 మహా:** ప్రజా ఉద్యమాలే ఊపిరిగా పోరాటాల ప్రాణంగా ప్రజలకు అండగా సిపిఐ పోరాడుతుందని సిపిఐ మండల కార్యదర్శి కర్నాటి భాను ప్రసాద్ అన్నారు. బుధవారం నేలకొండపల్లి సిపిఐ మండల కౌన్సిల్ సమావేశం ను కర్నాటి కృష్ణయ్య భవనం వద్ద కనకబండి సీతారాములు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడారు..... ఓట్ల కోసం కాకుండా ప్రజా సమస్యలే ఎజెండాగా నిత్యం ప్రజల మధ్య నిలబడి పోరాడేది సిపిఐ పార్టీ అని అన్నారు. దున్నేవాడికే భూమి కావాలని, శ్రమ దోపిడి వ్యతిరేకంగా బడుగు బలహీన వర్గాలను ఏకం చేసి తెలంగాణ రైతంగ పోరాటానికి నాయకత్వం వహించిన పార్టీ సిపిఐ అని అన్నారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అన్ని హామీలను చిత్తశుద్ధితో అమలు చేయాలని ఆయన కోరారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మతోన్మాద రాజకీయాలతో ప్రజా సమస్యలను విస్మరించి పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తున్నారని ఆరోపించారు. నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతుంటే వాటిని అదుపు చేయకుండా పేదవారి నడ్డి విరుస్తుందని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ పార్టీ తరపున పోటీ చేసేందుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఐ పార్టీ సహాయ కార్యదర్శి మారిశెట్టి వేంకటేశ్వరరావు, రైతు సంఘం మండల కార్యదర్శి పాల్తియ శ్రీనివాస్ రావు, కార్యవర్గ సభ్యులు మల్లెబోయిన ఉపేందర్,కర్నాటి నళిని రాణి,రాయల మాదవ్ రావు,మాళోతు అయోధ్య, పాలపాటి అశోక్, కౌన్సిల్ సభ్యులు చావా గణపతి, వల్లలా కృష్ణ, పొలంపల్లి నారాయణ,కాశబోయిన అయోధ్య, మేకల పుల్లయ్య, అనంత పుల్లయ్య, యలగాల వేంకటేశ్వర్లు,బాలిన కృష్ణంరాజు, తమ్మిశెట్టి మమత, భూక్యా రాములు పాల్గొన్నారు.



# అధునాతన పరికరాలతో వైద్య సేవలు

**నేలకొండపల్లి, జూన్ 25 మహా:** జిల్లా వ్యాప్తంగా అధునాతన పరికరాలతో నియోనేటల్ వైద్య సేవలు అందిస్తున్నట్లు ఈఎంఆర్ఐ, గ్రీన్ హెల్త్ సర్వీసెస్ సంస్థ ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ శివకుమార్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని సీహెచ్సీ ఆసుపత్రి వద్ద బుధవారం నియోనేటల్ వైద్య సేవలు గురించి అవగాహన సదస్సు ను నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు..ఖమ్మం జిల్లా లో 21, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 28, 108 అంబులెన్స్ సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఒక్కో వాహనం కనీసం నెలకు 120 వివిధ రకాల సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని వివిధ రకాల అత్యవసరాలలో హస్పిటల్ కు వెళ్లాలని అనుకునే వారు తప్పకుండా 108 సేవలను వినియోగించుకోవాలని సూచించారు. జిల్లా కు తొలిసారిగా నియోనేటల్ వాహనం మంజూరైన్నట్లు తెలిపారు. ఈ వాహనంలో అనేక అత్యాధునిక వైద్య పరికరాలు, ప్రత్యేక వైద్య నిపుణులు అందుబాటులో ఉంటారని అన్నారు. నవజాతి శిశు సంరక్షణ కోసం ఈ వాహనం ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ వాహనం ద్వారా వైద్య సేవలు పొందేందుకు అవసరమైన అవగాహన కోసం వైద్యులకు ప్రత్యేక సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సర్వీస్లు నిత్యం అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమర్జెన్సీ మెడికల్ ఎగ్జిక్యూటివ్ అధికారి దుర్గాప్రసాద్, 108 సిబ్బంది ఆజీమ్, పుష్పలత పాల్గొన్నారు.



# కూతురి పుట్టిన రోజు సందర్భంగా తండ్రి రక్తదానం

**టేకులపల్లి మహా:** టేకులపల్లి మండలం బొమ్మలపల్లి విద్యుత్ శాఖ ఏఈ పనిచేస్తున్న పిండిపోలు బుజ్జి కన్నయ్య తన కూతురు అభిజ్ఞ శ్రీ పుట్టినరోజు సందర్భంగా 35వ సారి రక్తదానం చేశారు తన తండ్రి పేరిట 25 సంవత్సరాల నుంచి నడుపుతూ వివిధ సేవ కార్యక్రమాలు రక్తదాన కార్యక్రమాలు చేయాలంటే చైతన్యం కల్పిస్తూ ప్రజలలో అవేర్నెస్ కల్పిస్తూ పిండి పూలు రామయ్య సేవా సంస్థ ద్వారా రక్తదానం శిబిరాలు రానున్న రోజుల్లో కూడా ఏర్పాటు చేయడం విస్తృతంగా జరుగుతుందని ఆయన తెలిపారు



# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమతంగా ఉండాలి

**నేలకొండపల్లి, జూన్ 25 మహా:** సీజనల్ వ్యాధుల పట్ల అప్రమతంగా ఉండాలని జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్. రాజశేఖర్ గౌడ్ సూచించారు. స్థానిక కమ్యూనీటి హెల్త్ సెంటర్ ను బుధవారం ఆకస్మికంగా తనీఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. పేషెంట్ల వద్దకు వెళ్లి వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. రోగులకు అందిస్తున్న భోజనం ను పరిశీలించారు. అనంతరం వైద్యులు, సిబ్బందితో సమీక్ష సమావేశం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు....సీజనల్ వ్యాధులు కాలం ప్రారంభమైనందున్న ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా తగిన వైద్య సేవలు అందించేందుకు తగిన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. విధులు పట్ల నిర్లక్ష్యం ను సహించేది లేదని హెచ్చరించారు. సమయపాలన పాటించాలని ఆదేశించారు. రోగులకు ఇబ్బందులు లేకుండా తగిన సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మంగళ, సిబ్బంది పాల్గొన్నారు.



## ఇల్లందు సిఐ సస్పెండ్

### ఉత్తర్వులను జారీ చేసిన మల్టీ జోన్-1 ఐజీ చంద్రశేఖర్ రెడ్డి

**ఇల్లందు జూన్ 25 (మహా):** భార్య భర్తల మధ్య వివాదం కేసులో భర్త తల్లిదండ్రులతో దురుసుగా ప్రవర్తించి వారి హక్కులకు భంగం కలిగించినందులకు గాను మల్టీ జోన్-1 ఐజీ చంద్రశేఖర్ రెడ్డి ఐపిఎస్ ఇల్లందు సీఐ సత్యనారాయణను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులను జారీ చేసారు. పోలీసు అధికారులు గానీ,సిబ్బంది గానీ ఎవరైనా పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో అమర్యాదగా ప్రవర్తిస్తే శాఖా పరమైన విచారణ జరిపి క్రమశిక్షణా చర్యలు తప్పవని ఈ సందర్భంగా తెలియజేసారు.

## డ్రగ్స్ మహమ్మరితో యువత జీవితాలు ఆగం



కారేపల్లి, మహా : యువత జీవితాలను డ్రగ్స్ మహమ్మరి ఆగం చేస్తుందని దాని బారిన పడవద్దని సింగరేణి సీఐ తిరుపతిరెడ్డి, ఎంఈవో దుగ్గిరాల జయరాజు, ఎస్సై బ్కెరు గోపిలు అన్నారు. కారేపల్లి మోడల్ స్కూల్లో మాదకదవ్యాల నిర్మూలనపై పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన, డాయింగ్ పోటీలను నిర్వహించారు. దీనిలో ప్రతిభ చూపిన విద్యార్ధులకు బహుమతులు అందజేశారు. ఈసందర్భంగా అధికారులు మాట్లాడుతూ యువత ఆలోచనలు వ్యక్తిగత, సమాజ అభివృద్ధి ఉపయోగపడేలా ఉండాలన్నారు. ప్యాషన్‌కోసం ప్రారంభించే ఏ వ్యాపకమైన అది వ్యక్తిత్వాన్ని, ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుందన్నారు. యువత వాటికి దూరంగా ఉండాలన్నారు.

**విజేతలకు బహుమతులు అందజేత**

విద్యార్ధులకు డ్రగ్స్ నిర్మూలనపై నిర్వహించిన ప్రతిభ చూపిన విద్యార్ధులకు బహుమతులు అందజేశారు. వ్యాసరచన పోటీలో కేజీబీవీ విద్యార్థి బీ.పుష్పాంజలి ప్రధమ బహుమతి, మోడల్ స్కూల్ విద్యార్థి పీ.సంతోష్ ద్వితీయబహుమతి, నిర్మల హైస్కూల్ విద్యార్థి హల్య తృతీయ బహమతిని సాధించారు. డ్రాయింగ్ పోటీలో మొదటి బహుమతి తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థి వర్షిని, ద్వితీయ, తృతీయ బహుమతులు మాధారం జేడీఏవీ విద్యార్థులు యోగేశ్వరి, దీప్తి లు సాధించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఎస్సైకిరణ్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రేమ్ కుమార్, భాస్కరరావు ఎంఐఎస్ కోఆర్డినేటర్ మోతిలాల్, కంప్యూటర్ ఆపరేటర్ విజయ్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో భాగ్యనగర్ తండా యువకుడు మృతి



**కారేపల్లి, మహా :** ఇల్లందు-ఖమ్మం ప్రధాన రహదారి కామేపల్లి మండలం మర్రిగూడెం సమీపంలో మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో కారేపల్లి మండలం భాగ్యనగర్‌తండాకిచెందిన యువకుడు వాంకుడోత్ సాయి కుమార్(22) మృతి చెందాడు. భాగ్యనగర్‌తండాకు చెందిన మిత్రులు వాంకుడోత్ సాయికుమార్, భూక్యా కుమార్ లు ఖమ్మం వెళ్ళి తిరుగివస్తున్న క్రమంలో వారు ప్రయాణిస్తున్న మోటర్ సైకిల్‌ను గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో వాంకుడోత్ సాయికుమార్ శరీరం నుజ్జును జు అయి అక్కడికక్కడే మృతి చెందాడు భూక్యా కుమార్‌కు గాయాల్కెనాయి. మృతదేహాన్ని పోస్టుమార్టం అనంతరం బుధవారం భాగ్యనగర్‌తండా తీసుకవచ్చారు. దీనిపై మృతుని తండ్రి రవి కామేపల్లి పోలీసుకు పిర్యాదు చేశారు.

## ప్రభుత్వ స్థలాన్ని పంచాయతీ భవనానికి కేటాయించాలి



**కారేపల్లి, మహా :** కారేపల్లిలోని సర్వే నెం. 38లోని ప్రభుత్వ స్థలాన్ని సింగరేణి గ్రామపంఛాయతీ భవన నిర్మాణానికి కేటాయించాలని కోరుతూ గ్రామస్తులు బుధవారం తహసీల్దార్ ఎస్.సంపత్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. సింగరేణి గ్రామపంచాయతీకి భవనంలేక గ్రంధాలయ భవన అవసరణంలో నిర్మించిన భవనం ఇరుకు గదులలో నడుస్తుందని వినతిలో తెలిపారు. కారేపల్లిలో బీసీ హాస్టల్ భవనంకు కేటాయించిన స్థలం పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం మధ్యలో ఉన్న ఖాళీ స్థలాన్ని పంఛాయతీ భవన నిర్మాణానికి కేటాయించాలని వినతిలో తహసీల్ధార్‌ను కోరారు. వినతిపత్రం అందించిన వారిలో గ్రామస్తులు తురక నారాయణ, కల్లూరి నాగచారి, గుండెబోయిన బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# ఖమ్మం జీజీహెచ్‌లో కలెక్టర్ ఫైర్

## ఆసుపత్రిలో దుర్వాసనపై కలెక్టర్ ఆగ్రహం

### వార్డు లలో చెత్త, డయాలసిస్‌లో దురవస్థ

### సమ్మె, సమస్యలపై స్పందించని సిబ్బంది

**ఖమ్మం,మహా:** స్వచ్ఛమైన వైద్యం అందించాల్సిన ప్రభుత్వ ఆసుపత్రిలోనే చెత్త రాజ్యం కొనసాగుతుంటే, సాధారణ ప్రజలకు ఏం మిగులుతుంది? ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (జీజీహెచ్) లో పారిశుద్ధ్య కార్మికులు సమ్మె చేయడం వల్ల నెలకొన్న గందరగోళ పరిస్థితులపై జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తలెత్తిన అసహనం... సమగ్ర తనిఖీకి దారి తీసింది. డాక్టర్ శ్రీజతో కలిసి కలెక్టర్ ఆసుపత్రి చుట్టూ ఒక్కో వార్డును పరిశీలిస్తూ, పరిపాలనా అవినీతి, నిర్లక్ష్యాన్ని బట్టబయలు చేశారు. ఉన్నతాధి కారుల గైరు హాజరు, చెత్త పోగులు, రోగులకు ఎర్రగుల్లుగా మారిన పరిస్థితులపై కలెక్టర్ ఆగ్రహంతో ఊగిపోయారు. బాధితుల వేదనకు స్పందిస్తూ, “ఇదేనా ప్రభుత్వ వైద్యం?” అనే ప్రశ్నను ప్రత్యక్షంగా అధికారులు ఎదుర్కోవాల్సి వచ్చింది. చివరగా, ఆసుపత్రిని శుభ్రంగా చేయించి, వైద్య సేవలను ప్రామాణికంగా అందించాలన్న ఆదేశాలు జారీ చేశారు. పారిశుద్ధ్య కార్మికులు సమ్మెకు దిగిన నేపథ్యంలో ఆసుపత్రి నిండా చెత్త పోగయింది. ఆసుపత్రి ప్రాంగణం చెత్తకుప్ప లుగా మారి, వాసనతో రోగులు, బంధువులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి బుధవారం అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజతో కలిసి అకస్మాత్తుగా ఆసుపత్రికి చేరుకున్నారు. వెంటనే ఆసుపత్రి లోపలికి ప్రవేశించి వాస్తవాలను పరిశీలించారు. కానీ ఆశ్చర్యకరంగా అక్కడ ఆసుపత్రి సూపరిం టెండెంట్, డిప్యూటీ సూపరింటెండెంట్ ఇద్దరూ కనిపించలేదు. దీంతో కలెక్టర్ తానే స్వయంగా వార్డుల్లోకి వెళ్లి పరిశీలనలు జరిపారు. రోగులు చికిత్స తీసుకుంటున్న ప్రదేశాల్లో చెత్తకుప్పలుం డటంతో కలెక్టర్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. “కార్మికులు సమ్మె చేయడమే సమ స్య అయితే, ప్రత్యామ్నాయ చర్యలు ఎందుకు తీసుకోలేదు?” అంటూ సూపరింటెండెంట్‌పై తీవ్రంగా మండిపడ్డారు. ఆ సమయంలో రోగులెవరో రక్త పరీక్షలు (ఎల్ఎఫ్టీ) కోసం వారం రోజు లుగా తిరుగుతున్నప్పటికీ పట్టించుకోవడం లేదని కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దీనిపై ఆయన అధికారులపై సూటిగా ప్రశ్నలు వేశారు. అంతటితో ఆగకుండా డయాలసిస్ కేంద్రం, జనరల్ వార్డులను పరిశీలించారు. అక్కడ కూడా అదే దుస్థితి. సిబ్బంది చలనం లేని విధంగా తమ పనుల్లో నిర్లక్ష్యం వహిస్తున్నదీ కనిపించడంతో కలెక్టర్ స్పష్టంగా హెచ్చరించారు. “ఆసుపత్రిలో ఉన్న ప్రతి మూలలో చెత్త, సిబ్బంది కనిపించకపోవడం, బాధితులు తిరుగుతూ నష్టపోవడం ఇవన్నీ బాధాకరమైన విషయాలు. ఇప్పుడు నుంచి ఏ విరామం లేకుండా శుభ్రత పనులు చేయాలి. రోగులకు తగినంత డైట్ అందించాలి. నిర్లక్ష్యానికి తావు లేదు. అవసరమైతే చర్యలు తప్పవు అనికలెక్టర్ హెచ్చరించారు.

మహా పత్రిక
ANN తెలుగు



# పదిసార్లు పార్టీ మారిన వారికి మమ్మల్ని విమర్శించే హక్కు లేదు

## కూసుమంచి మండల మహాసభలో సీపీఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు

**కూసుమంచి, జూన్ 25, మహా:** భారతదేశంలో స్వాతంత్రానికి ముందు స్వాతంత్రం తరువాత కార్మికులకు, కర్షకులకు ప్రజలకు హక్కులు సాధించి పెట్టడంలో భారత కమ్యూనిస్టు పార్టీ తో పాటు ఇతర కమ్యూనిస్టు పార్టీలు కీలకపాత్ర పోషించాయని సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు కొనియాడారు. సిపిఐ కూసుమంచి మండల మహాసభ అమరజీవి సంగబత్తుల వెంకటరెడ్డి, పోటు ప్రసాద్ ప్రాంగణం కూసుమంచి మండల కేంద్రంలోని యోగానందం ఫంక్షన్ హాల్ లో సంగబత్తుల ఉపేందర్ రెడ్డి అధ్యక్షతన బుధవారం జరిగింది. తోలుత మండల కేంద్రంలో పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మహాసభల ప్రారంభ సూచకంగా ఏర్పాటుచేసిన అరుణ పతాకాన్ని సీపీఐ సీనియర్ నాయకులు భూక్య మంగ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భాగం హేమంతరావు మాట్లాడుతూ.. మతం పేరుతో ఉన్మాదం చేసే వాళ్ళు ఉగ్రవాదలతో సమానమని, వంద సంవత్సరాల కాలంలో సిపిఐ పార్టీ లేదా కమ్యూనిస్టు పార్టీలు దేశానికి ఏం చేశాయని కొంతమంది అవివేకులు కళ్ళున్నా చూడలేని కబోదులు మాట్లాడుతున్నారని ప్రస్తుత యువతకు కూడా కమ్యూనిస్టు పార్టీ తెలియజెప్పాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. భారతదేశ స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొని స్వాతంత్రం అనంతరం కూడా ప్రజల కార్మిక కర్షక హక్కుల కోసం అనునిత్యం పోరాటం చేస్తున్న పార్టీ సిపిఐ అన్నారు. సిపిఐ తో పాటు ఇతర కమ్యూనిస్టు పార్టీలు కలిసి పోరాటం చేయటం వల్లనే దేశంలో జమీందారులు జాకీర్దారుల పటేల్ పట్వారి ల వ్యవస్థలు రద్దయ్యు అన్నారు. ఆ వ్యవస్థలో రద్దవటం కారణంగా ఎంతోమంది భూమిలేని కౌలు రైతులకు భూమి లభించింది అన్నారు. కార్మికులందరూ కమ్యూనిస్టు పార్టీల అందరితో ముఖ్యంగా ఏఐటియుసి ఆధ్వర్యంలో చెప్పిన పోరాటాల ఫలితంగా 44 కార్మిక హక్కు చట్టాలను సాధించుకున్నాయన్నారు. స్వాతంత్రం అనంతరం కూడా ఇన్ని సంవత్సరాల పాటు దేశంలో రాచరిక వ్యవస్థ నడిచిందనటానికి నాటి నిజాం రాజును అప్పటి కేంద్ర ప్రభుత్వం రాజ్ ప్రముఖ్ గా నియమించటమేనన్నారు. అటువంటి రూపుమాపటానికి సిపిఐ చేసిన పోరాటం అజరామరం అన్నారు. దేశ స్వాతంత్రం తో పాటు దేశంలోని ప్రజల హక్కులను ఆస్తులను పరిరక్షించడానికి సిపిఐ చేసిన పోరాటం నేటి యువత తప్పక తెలుసుకోవాలన్నారు.

### ఇల్లు కావాలని అడిగింది కమ్యూనిస్టులే: జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్

పేద ప్రజలకు ఇల్లు కట్టించాలని మొట్టమొదటిసారి అసెంబ్లీలో ప్రస్తావించింది కమ్యూనిస్టులేనని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ అన్నారు. 1973వ సంవత్సరంలో ప్రతిపక్ష నేతగా ఉన్న సిపిఐ శాసనసభ్యులు మహమ్మద్ రజబ్ అలీ అసెంబ్లీలో పేదలకు ఇల్లు కట్టించడానికి 5,000 రూపాయలను మంజూరు చేయాలని అడగగా అప్పటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావు ఒప్పుకున్నారని ఆయన తెలిపారు. అలా కమ్యూనిస్టులు అడిగిన 5000 నుండి ఈరోజు 5 లక్షల వరకు ఇల్లు కట్టుకోవడానికి ప్రభుత్వం నిధులను మంజూరు చేస్తుందంటే అది కమ్యూనిస్టులు చలవేనన్నారు. 2006వ సంవత్సరంలో రైతుల రుణమాఫీలు చేయాలని బ్యాంకులు ఎదుట సిపిఐ ఆధ్వర్యంలో 48 గంటల పాటు ఆందోళన కార్యక్రమం చేస్తే అవహేళన చేశారని, రైతుల రుణాలు మాఫీ ఎలా చేస్తారని అప్పటి ప్రభుత్వ పెద్దలు ఎద్దేవా చేశారన్నారు. బడా పెట్టుబడిదారులకు రుణాల మాఫీ చేసినప్పుడు దేశానికి అన్నం పెట్టే రైతన్న బ్యాంకు రుణమాఫీ ఎందుకు చేయకూడదని ప్రశ్నించగా తోలుత 25 వేల రూపాయల రుణమాఫీ చేయటానికి అప్పటి ప్రభుత్వాలు ముందుకు వచ్చాయని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాష్ట్ర సమితి సభ్యులు జమ్మల జితేందర్ రెడ్డి మాట్లాడుతూ.. కమ్యూనిస్టు పార్టీకి గైగోళ్లపల్లి నిలయంగా ఉందన్నారు. ఈ గ్రామాన్ని కమ్యూనిస్టులే పాలించిన సంగతి ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. సంగబత్తుల వెంకటరెడ్డి కమ్యూనిస్టు పార్టీని అభివృద్ధి చెందించడంలో కీలక పాత్ర పోషించారని ఆయన కొనియాడారు. ఆయన లేకుండా మండల మహాసభలు జరగటం బాధాకరమైన విషయం అన్నారు. ఆయన జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి, తెలంగాణ గిరిజన సమైక్య రాష్ట్ర అధ్యక్షులు అజ్మీరా రామ్మూర్తి నాయక్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తోటా రామాంజనేయులు, జిల్లా సమితి సభ్యులు గుండేపంగు మల్లేష్, మండల కార్యదర్శి భూక్యా నరసింహ, మండల పార్టీ నాయకులు, ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### కమ్యూనిస్టుగా ఉంటే గుండెలనిండా గర్వంగా ఉంటుంది:మహమ్మద్ మౌలానా

కమ్యూనిస్టుగా ఉంటే గుండెల నిండా గర్వంగా ఉంటుందని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మౌలానా అన్నారు. బుధవారం కూసుమంచి మండల కేంద్రంలో జరిగిన పార్టీ మండల 6వ మహాసభలో వారు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ సత్తా చాటాలని, పార్టీ బలోపేతానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజాసంఘాల నాయకులు కృషి చేయాలని సూచించారు.

# సీతారామ మినీ డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్‌ను స్వాగతిస్తున్నాం

## గ్రామసభలు త్వరితగతిన పూర్తి చేసి పనులు ప్రారంభించాలి

- సిపిఎం పోరాట ఫలితమే మినీ డిస్ట్రిబ్యూటరీలు
- సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు

**భద్రాద్రి కొత్తగూడెం(మహా న్యూస్):** సీతారామ ప్రాజెక్టు పరిధిలో డిస్ట్రిబ్యూటరీ కాలువలను తవ్వడానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసి టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి గ్రామ సభల ద్వారా భూములు సేకరణ చేస్తామని ప్రకటించడాన్ని సిపిఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ స్వాగతిస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. సీతారామ ప్రాజెక్టు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజల ఆకాంక్ష మేరకు నిర్మితవుతుందని అన్నారు. ఈ జిల్లాలో నిర్మితమయ్యే ఈ ప్రాజెక్టు ద్వారా ఈ జిల్లా ప్రజానీకానికి భూములకు నీళ్లు రావాలనే ఆందోళనను ఉద్యమాన్ని సిపిఎం ప్రారంభించిందని సిపిఎం ఉద్యమ పోరాట ఫలితంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం హర్షించదగిన పరిణామం అన్నారు. సిపిఎం పోరాట ఫలితంగా ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తూనే డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్ తవ్వడానికి తగిన భూమి సేకరణ త్వరగా జరపాలని అన్నారు. అందుకు గ్రామసభలు పెట్టాలని రైతాంగానికి భూములు కోల్పోయే ప్రజలకు వివరించాలని వారిని చైతన్యం చేసి భూమి సేకరణ చేయాలని అందుకు సిపిఎం శ్రేణులు సహకరిస్తాయని అన్నారు. భూములు కోల్పోతున్న రైతాంగానికి 2013 భూ సేకరణ చట్టం ప్రకారంగా నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రస్తుతం 382.97 కోట్లు నిధులు కేటాయించినట్టుగా సీతారామ ప్రాజెక్టు డిఈ రాణి ప్రకటించడాన్ని ఆహ్వానిస్తున్నామని అన్నారు. కానీ భూ సేకరణకు ఈ నిధులు సరిపోవని అన్నారు. సకాలంలో నిధులు విడుదల చేసి భూమి సేకరణ చేసి పనులు వెంటనే ప్రారంభించాలని కోరారు. గ్రామసభలు నిర్వహించడం ఎంజాయ్మెంట్ సర్వేలో మొదటి దశలో 41.813 వేల ఎకరాలకు నీరు అందుతుందని చెరువులు కుంటలు నింపాలని కోరారు. అలాగే పలు మండలాలలో ఉన్నటువంటి ఫారెస్ట్ సమస్యను పరిష్కరించకుండా పనులు ప్రారంభిస్తే మధ్యలో ఆగిపోయే ప్రమాదం ఉందని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. జిల్లాలో ఉన్న మొత్తం భూములకు నీళ్లు ఇవ్వాలని కోరారు. మొదటిదశ అశ్వాపురం, బూర్గంపాడు, పాల్వంచ, ములకలపల్లి, సుజాతనగర్, చంద్రుగొండ, చుంచుపల్లి, కొత్తగూడెం, అశ్వరావుపేట, దమ్మపేట మండలాలకు నీరు చేరుతుందని అధికారులు తెలిపారని కానీ ఇల్లందు టేకులపల్లి కామేపల్లి మండలాల మీదుగా బయ్యారం పెద్ద చెరువుకు నీరు చేరవలసి ఉందని వీటికి సంబంధించినటువంటి వివరాలు ప్రభుత్వం కానీ అధికారులు కానీ ప్రజలకు తెలియజేయడం లేదని ఆరోపించారు. వాస్తవాలను ప్రజలకు తెలియజేయాలని సిపిఎం కోరుతుందని అన్నారు. భూసేకరణ కోసం పర్యటించే బృందాలకు సిపిఎం సహకరిస్తుందని అన్నారు. భూసేకరణ వలన భూమి కోల్పోయిన రైతులకు పెరిగిన ధరలకనుగుణంగా తగిన నష్టపరిహారం చెల్లించకుంటె పోరాటం తప్పదని అన్నారు. ఇప్పటికే అమ్మగారి పల్లిలోని రైతాంగానికి నష్టపరిహారం చెల్లించమని కోర్టు తీర్పు చెప్పినప్పటికీ నేటి వరకు నష్టపరిహారం ఇవ్వలేదని వారికి నష్ట పరిహారం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.




# స్థానికులకే అవకాశం ఇవ్వాలి

**భద్రాద్రి కొత్తగూడెం(మహా న్యూస్):** ప్రైవేట్ సంస్థలు సింగరేణి నిబంధనలు ఉల్లంఘిస్తే చూస్తూ ఊరుకోలేమని ఐ ఎఫ్ టి యు యూనియన్ హెచ్చరిస్తుందని నాయకుల పేర్కొన్నారు. కొత్తగూడెంలో కొత్తగా రాబోతున్న ఓబీ సౌదా కంపెనీ స్థానికులకు అవకాశం ఇవ్వాలని అలా కాదని సింగరేణి నిబంధనలు ఉల్లంఘిస్తూ స్థానికేతరులకు ఎక్కువ అవకాశం కల్పిస్తే ఆ కంపెనీలపై పోరాటం తప్పదని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్(ఐఎఫ్టియు) రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎండి రాసుద్దీన్, ఏ వెంకన్నలు పిలుపునిచ్చారు. కొత్తగూడెం రైటర్ బస్తి ఐఎఫ్టియు కార్యాలయం నందు బుధవారం రీజియన్ ఉపాధ్యక్షులు మోత్కూరి మల్లికార్జునరావు అధ్యక్షులు జరిగిన ఈ జనరల్ బాడీలో వారు పాల్గొని ప్రసంగిస్తూ సింగరేణిలో లేని కొత్త ఆనవాయితీని ఈ సౌదా కంపెనీ తీసుకొస్తూ ఉందని ఇది రేపు మిగతా ప్రైవేటు ఓబి కంపెనీలకు కూడా అలవాటు అయ్యే ప్రమాదం ఉందని దీన్ని తక్షణమే ఉపసంహరించుకొని పాత పద్ధతిలోనే రిక్రూట్మెంట్ కొనసాగించాలని పిలుపునిచ్చారు. 600 మంది కార్మికులు గతంలో భూములు కోల్పోయి నిర్వాసితులుగా మారి అక్కడ ఓబీలో పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. అలాంటి కార్మికులు ఈనాడు ప్రైవేట్ ఏజెన్సీ రూపంలో అప్లై చేసుకోండి అంటే అక్కడ ఉన్న వారందరికీ చదువు రాదని ఎక్కడైతే ఓపెన్ కాస్ట్ తీస్తున్నాము అక్కడే ఉండి ఆధారాలు సేకరించాలని వారన్నారు. సౌదా కంపెనీ స్థానికులకు అందరికి అవకాశాలు ఇవ్వాలని అన్నారు. 2019 తర్వాత ఖాళీగా ఉండటం వల్ల వీళ్లకు వీటిసి మెడికల్ లేదని అప్లికేషన్లు తీసుకొని వీటిని మెడికల్ ఆ కంపెనీ ఏర్పాటు చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ సి సి డబ్ల్యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు, కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి ఎన్ సంజీవ్, మోత్కూరి మల్లికార్జునరావు, వాసు, అశోక్, శ్రీనివాస్, చందర్, సురేష్, రమేష్ వెంకన్న, రాజు, విజయ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.




# హెూంవర్క్ చేయలేదని.. విద్యార్థిని మందలించిన ఉపాధ్యాయుడు

## మనస్థాపంతో విద్యార్థి ఆత్మహత్యాయత్నం... రామ్ నగర్‌లోని ఎస్ఆర్‌డిజి పాఠశాలలో ఘటన

**భద్రాద్రి కొత్తగూడెం(మహా న్యూస్):** తమ స్కూలు ర్యాంకులు సాధించాలని పట్టుదలతో విద్యార్థులపై చదువుల భారం మోపుతున్నారు. ఇదే తరహాలో పదో తరగతి చదువుతున్న విద్యార్థి హెూంవర్క్ చేయలేదంటూ ఉపాధ్యాయుడు మందలించడంతో మనస్థాపానికి గురై ఎలకల మందు నీటిలో కలుపుకొని వారు నిర్వహించే స్కూలు బస్సులోనే సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డ సంఘటన బుధవారం వెలుగులోకి వచ్చింది. అసలేం జరిగిందంటే రాంనగర్ లోని పాఠశాలలో పదో తరగతి చదువుతున్న ఉప్పరిగూడెం కి చెందిన బానోత్ భరత్ ఎప్పటి లాగానే మంగళ వారం పాఠశాలకు వచ్చాడు. పదోతరగతి క్లాసులను బోధిస్తున్న పాఠశాలకు చెందిన రమేష్ హెూంవర్క్ ఎందుకు చేయలేదంటూ విద్యార్థిని బానోత్ భరత్ను మందలించాడు. దీంతో మనస్థాపానికి గురైన ఆ విద్యార్థి మరుసటి రోజేనా బుధవారం ఉప్పరిగూడెం నుంచి పాఠశాల బస్సులో వస్తూ తాను వెంట తెచ్చుకున్న ఎలుకల మందును వాటర్ బాటిల్లో కలుపుకొని సేవించాడు. ఈ విషయాన్ని తోటి విద్యార్థులు సంబంధిత ఉపాధ్యాయులకు జరిగిన సంఘటనను తెలియజేయడంతో హుటాహుటిన ఆ విద్యార్థికి వైద్య చికిత్సలు చేసేందుకు కొత్తగూడెం లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. వైద్య చికిత్సలు పొందుతున్న విద్యార్థికి మెరుగైన వైద్యం అందించేందుకు హైదరాబాద్కు తీసుకువెళ్లాలని తల్లిదండ్రులు కోరగా ఆ విద్యార్థి క్షేమం కోసం మెరుగైన వైద్యం కోసం హైదరాబాదు తరలించారు. ప్రస్తుతం ఆ విద్యార్థి ఆరోగ్యం నిలకడగా ఉండడంతో తల్లిదండ్రులు పాఠశాల ఉపాధ్యాయులు ఊపిరి పీల్చుకున్నారు. అసలే ఎలకల మందు సేవించి విద్యార్థి పరిస్థితి విషమంగా మారుతుండటంతో విద్యార్థి తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు.